సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**మార్చి 01, 2019**

## రాణి లక్ష్మి బాయి నగర సహకార బ్యాంకు లిమిటెడ్, ఝాన్సీ (ఉత్తర్ ప్రదేశ్) – జరిమానా విధించబడింది

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించే విధంగా) సెక్షన్ 46(4) తో కలిపి, సెక్షన్ 47A(1)(c) లోని అధికారాలను వినియోగించుకొని, రుణ సమాచార కంపెనీల (CICs) సభ్యత్వం, ఇంటర్-బ్యాంక్ కౌంటర్ పార్టీ పరిమితిపై ప్రూడెన్షియల్ నిబంధనలు, బోర్డు యొక్క ఆడిట్ కమిటీ, ఆదాయ గుర్తింపు, ఆస్తి వర్గీకరణ, ప్రొవిజనింగ్ మరియు ఇతర సంబంధిత విషయాలు - నగర సహకార బ్యాంకులు, 'మీ వినియోగదారుని తెలుసుకోండి' (KYC)/ఎఎంఎల్ (AML) మార్గదర్శకాలు మరియు పెట్టుబడి లావాదేవీల ఏకకాలిక ఆడిట్ మొదలగు అంశాలపై, భారతీయ రిజర్వు బ్యాంకు యొక్క సూచనలు/మార్గదర్శకాలు ఉల్లంఘించినందుకు, రాణి లక్ష్మి బాయి నగర సహకార బ్యాంకు లిమిటెడ్, ఝాన్సీ (ఉత్తర్ ప్రదేశ్)పై, భారతీయ రిజర్వు బ్యాంకు ₹ 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు మాత్రమే) జరిమానా విధించింది.

భారతీయ రిజర్వు బ్యాంకు జారీచేసిన షో-కాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా బ్యాంక్ లిఖిత పూర్వక సమాధానాన్ని సమర్పించింది. కేసులోని వాస్తవాలను, బ్యాంక్ ప్రత్యుత్తరం పరిశీలించిన తరువాత, ఈ విషయంలో బ్యాంకు యొక్క ఉల్లంఘన వాస్తవమని మరియు జరీమానా విధించదగినదిగా భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**అజిత్ ప్రసాద్**
**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన సంఖ్య : 2018-2019/2075**